# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- 20 ఏండ్లలో జరుగని అభివృద్ధి నాలుగేండ్లలో చేశా
- 24 గంటల కరెంట్ రావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలి
- బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- కనగల్ మండలంలో ఎన్నికల ప్రచారం



కనగల్ మండలం ఇరుగంటి పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి. పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ సిటీ, నవంబరు 24 : నల్లగొండ నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. కనగల్ మండలం జంగమయ్యగూడెం, ఇరుగంటిపల్లి, తంగెళ్లవారిగూడెం,చిన్న మాదారం, చెట్లచెన్నారం, బాబాసాయిగూడెం, ఎస్. లింగోటం, తిమ్మన్నగూడెం, తేలకంటిగూడెం, ఇస్లాంపురం, కన్నెబాయితండా గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో సాగును పండుగలా మార్చారన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదన్నారు. సీఎం కేసీఆర్‌అన్ని సామాజిక వర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమ ఫలాలను ఇంటి ఇంటికి అందిస్తున్నారని అన్నారు. మండలంలో 20 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి చేసింది. ఏమి లేక పోగా మరోక్క అవకాశం ఇవ్వమని అడుగుతున్నాడని అలాంటి వారిని నమ్మి ఓటు వేస్తే అభివృద్ధి అగిపోదన్నారు. కాంగ్రెస్ నాయకులు మోసపూరిత హమీలు గుప్పిస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కరోనా సమయంలో 4 ఏండ్లుగా కనపడని వ్యక్తులు మళ్లీ దొంగ మాటలు డబ్బు సంచులతో వస్తున్నారని వారిని తరిమి కొట్టాలన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామాల్లో ఉన్న ప్రతి పనిని దగ్గర ఉండి చేస్తానన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటల కరెంట్ రోజున రైతులు ప్రజలు కరువు బారిన పడలేదన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. సీఎం కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాషా, జడ్పీటీసీ చిట్లా వెంటేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, సర్పంచులు అమరేజి క్రాంతీశ్రీనివాస్, కన్నెబోయిన సతీశ్, ఇస్లావత్ హనుమంత రెడ్డి, కడారి రాజేశ్వరి, కన్నెబోయిన గంగమ్మాచంద్రమ్మ, ఇస్లావత్ హేయానాయక్, నామా కౌసల్య, నాయకులు నాగులవంచ వెంకటేశ్వరావు, రామగిరి శ్రీధర్‌రావు, జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, మల్లెకంటి రాజు, అమరేజి శ్రీనివాస్, పిండి పాపారెడ్డి, బైరగోని వెంకన్నగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆజయ్ కుమార్‌రెడ్డి, బుర్రి శ్రీమాన్ పాల్గొన్నారు.



ఇరుగంటి పల్లిలో ప్రచారానికి హాజరైన ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న అనీస్ ముక్తదర్

## బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం

- బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు అనీస్ ముక్తదర్

నల్లగొండ, నవంబర్ 24: బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు ప్రాధాన్యం కల్పించిందని బీఆర్ఎస్ ముస్లిం రాష్ట్ర నాయకుడు అనీస్ ముక్తదర్ అన్నారు. ఆయన నల్లగొండ మీర్‌బాగ్ కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన పందేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలతో పాటు అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యత ఇస్తూ పాలన చేయటం వల్లనే రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉన్నట్లు తెలిపారు. పేద ముస్లిం కుటుంబాలు షాదీ ముబారక్ ద్వారా ఎంతో ఆర్థికంగా ఉపశమనం పొందుతున్నట్లు తెలిపారు. ఇమామ్‌లను ఎప్పుడైనా ఏ పాలకులైనా గుర్తించారా అని ప్రశ్నించారు. బీజేపీలాంటి పార్టీలు మతం పేరుతో విభజనలు చేస్తున్నదని అలాంటి వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. గడిచిన కాలంలో కాంగ్రెస్‌కు ఎన్నో సార్లు అవకాశమిస్తే ముస్లింల గురించి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. నల్లగొండలో కంచర్ల భూపాల్ రెడ్డి రెండేండ్లలో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని.. ప్రజలు 20 ఏండ్లు అవకాశమిచ్చినప్పటికీ కోమటిరెడ్డి అభివృద్ధి ఎందుకు చేయలేదన్నారు. నేడు కాంగ్రెసోళ్లు పబ్బం గడుపుకోని పోయేందుకు వచ్చారని అలాంటి వాళ్లను నమ్మి ఓటేస్తే నల్లగొండ ప్రజల పరిస్థితి అథోగతే అవుతుందని అన్నారు. మన మధ్యన ఉండే నాయకుడు భూపాల్ రెడ్డి అని అలాంటి వాళ్లకు అవకాశమివ్వాలన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు సమావేశంలో నాయకులు ఫైమన్ ఖాన్, జాఫర్, అఖిల్, ఫయాజ్, సిరాజ్, అజార్,బషీర్, నదీమ్, గణేశ్, మహేశ్,ముజీబ్ తాహీర్,వాజిద్, జమాల్, అనూస్, పుర్‌భాన్ పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు : బీఆర్ఎస్వీ

కట్టంగూర్, నవంబర్ 24 : నకిరేకల్‌లో ఓడిపోతున్నామని భయంతోనే కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి గోలి శివప్రసన్నకుమార్ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్‌లో చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్ ప్రచార రథంపై, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ వాహనంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేయడం సిగ్గుమాలిన పని అన్నారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని లేకుంటే ప్రజలే ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడం ఖాయమని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

## పర్యావరణ పరిక్షణలో భాగస్వామ్యం కావాలి

- డీఈఓ భిక్షపతి

రామగిరి, నవంబర్ 24: విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని డీఈవో బి.భిక్షపతి అన్నారు. నల్లగొండలోని డైట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 50 పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం రాష్ట్ర జాతీయ హరిత దళాలు హైదరాబా ద్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 'సుస్థిర జీవన విధానం-మన బాధ్యత' అనే అంశంపై జాతీయ హరిత దళాలపై ఎన్‌జీజీ విద్యార్థులకు శిక్షణ అందించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్‌జీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ టి.రాధిక, పర్యావరణ ప్రేమికుడు మిట్టపల్లి సురేశ్ గుప్తా పాల్గొన్నారు.

### ఎన్నికల విధులకు ఉపాధ్యాయులు హాజరుకావాలి

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మార్చి 2024లో జరిగే పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల నామినల్ రూల్స్‌ను పటిష్టంగా తయారు చేయాలని డీఈఓ భిక్షపతి సూచించారు. నల్లగొండలో సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో జిల్లాలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నామినల్ రూల్స్ తయారీపై నిర్వహించిన శిక్షణలో ఆయన హాజరై మాట్లాడారు. ఈనెల 30 జరిగే ఎన్నికల్లో విధులకు నియమించిన ఉపాధ్యాయులు శిక్షణకు, ఎన్నిల విధులకు విధిగా హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య పాల్గొన్నారు.

# తుస్సుమన్న కాంగ్రెస్

## రేవంత్ సభల్లో ఖాళీ కుర్చీలు

- ఉమ్మడి జిల్లా పరిధిలో మూడు చోట్ల జనం లేక వెలవెల
- ఐదారుగంటల ఆలస్యంగా రాక
- వచ్చామా... వెళ్లామా అన్నట్లుగా వెనుదిరిగిన జనం
- సభల పేరుతో పంతం నెగ్గించుకున్న రేవంత్‌రెడ్డి
- సీనియర్లకు ఇష్టం లేకున్నా నల్లగొండలో పర్యటన

నల్లగొండ ప్రతినిధి, నవంబర్24(నమస్తే తెలంగాణ). : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శుక్రవారం నల్లగొండ జిల్లా నకిరేకల్, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోజరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభల్లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే వాస్తవంగా రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో ఉమ్మడి జిల్లా పరిధిలోని సభల్లో పాల్గొనాల్సి ఉంది. వాతావరణం అనుకూలిం చకపోవడంతో హెలికాప్టర్‌లో రావడం సాధ్యంకాలేదు. హెలి కాప్టర్‌లో పర్యటనకు అనుకూలంగా లేకపోయినా జిల్లా సీనియర్లను కాదని నల్లగొండలో అడుగుపెట్టాలన్న ఛాలెంజ్‌తో రోడ్డు మార్గంలో బయల్దేరి వచ్చారు. అన్ని చోట్ల కూడా రేవంత్‌రెడ్డి పర్యటన ఐదు నుంచి ఆరు గంటల ఆలస్యంగా కొనసాగింది. దాంతో ఆయన ప్రసంగించే సమయానికి అన్ని చోట్ల మెజార్టీగా ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. నకిరేకల్‌లోని ఇండోర్ స్టేడియంలో మధ్యాహ్నం 12 గంటలకు జరగాల్సిన సభ కోసం వచ్చిన జనం రెండు గంటల వరకు కూడా రేవంత్‌రెడ్డి అడ్రస్ లేకపోవడంతో తిరుగుముఖం పట్టారు. వచ్చిన వాహనాలన్నీ తిరిగి ఊర్ల బాట పట్టాయి. తర్వాత సాయంత్రం 4 గంటలకు వస్తాడని చెప్పి జనాన్ని పోకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పటికే విసిగిపోయిన జనం తమను తీసుకువచ్చిన వాహనాల్లో ఇంటిబాట పట్టారు. తీరా సాయంత్రం 4.47గంటలకు రేవంత్‌రెడ్డి సభా ప్రాంగణానికి చేరుకునే సరికి మెజార్టీ భాగం వెళ్లిపోయారు. తర్వాత తుంగతుర్తి నియోజకవర్గ సభ తిరమలగిరిలో మధ్యాహ్నం ఒంటి గంటకు జరగాల్సి ఉంది. ఈ సభకు రేవంత్‌రెడ్డి సాయంత్రం ఆరు గంటలకు చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు సభ కోసం వచ్చిన జనం అంతసేపు వేచి చూడలేక వెళ్లిపోయారు. దాంతో రేవంత్‌రెడ్డి వచ్చే సమయానికి సభలో పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానికులే సభలో కనిపించారు. ఆలేరు నియోజకవర్గ సభ మధ్యాహ్నం 2 గంటలకు అని చెప్పి సాయంత్రం ఏడు గంటల వరకు రేవంత్‌రెడ్డి అడ్రస్ లేరు. దాంతో జనం ఐదు గంటల వరకే మెజార్టీ భాగం వెళ్లిపోయారు. అయినా సరే సాయంత్రం 7.56 గంటలకు రేవంత్‌రెడ్డి ఆలేరుకు చేరుకున్నారు. దాంతో ఇక్కడ ఖాళీ కుర్చీలతోనే రేవంత్‌రెడ్డి తన ఉపన్యాసం కొనసాగించాల్సి వచ్చింది. ఇక అన్ని చోట్లా సభలకు వచ్చిన జనం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ కనిపించారు. డబ్బులు ఇస్తామని సభలకు తీసుకొచ్చి... నాలుగైదు గంటల పాటు ఎదురుచూసేలా చేశారని తిట్టుకున్నారు. సభ ఎప్పుడో అని చెప్పి ఐదారు గంటల ఆలస్యంగా రావడం ఏంటీ... రేవంత్‌రెడ్డి తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు ఇస్తున్నామని చెప్పి రేవంత్‌రెడ్డి వచ్చే వరకు అక్కడే ఉండాలని బలవంతం చేయడమేంటని అన్ని చోట్ల కామన్ చర్చ వినవచ్చింది. జనం ఓపికను పరీక్షించేలా సాగిన రేవంత్‌రెడ్డి పర్యటన అభ్యర్థులకు ఎంత మంచి చేస్తుందో లేదో కానీ... ప్రజల్లో మాత్రం లేని వ్యతిరేకతను తెచ్చిపెట్టుకున్నట్లైందన్న చర్చ ఆ పార్టీ వర్గాల్లో సాగుతుండడం విశేషం.

### నకిరేకల్ కాంగ్రెస్ ప్రజా ఆశీర్వాద సభ అట్టర్‌ప్లాప్

నకిరేకల్ : నకిరేకల్ మినీస్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా భరోసా సభ అట్టర్ ప్లాప్ అయింది. సభకు విచ్చేసిన ప్రజలు వచ్చినట్లుగానే వెళ్లిపోతున్న జనాన్ని ఆపేందుకు కాంగ్రెస్ నాయకులు నానా తంటాలు పడాల్సివచ్చింది. కుర్చీల్లో కూర్చోవాలని పదే పదే మైకులో చెప్పినా ప్రజలు వినకుండా వెళ్లిపోయారు. దాదాపు ఉదయం 10 నుంచి 12 గంటల ప్రాంతంలో సభాస్థలికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు 2.00లకే వెనుదిరిగి ఇంటిబాట పట్టడం పార్టీ శ్రేణుల్లో కలవరం మొదలైంది. రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 2.00 గంటలకు సభకు హాజరుకావాల్సి ఉండగా వాతావరణ పరిస్థితుల వల్ల హెలికాప్టర్ అంతరాయం ఏర్పడింది. దాంతో 2.00 గంటలకు వరకు ఓపిక పట్టిన కాంగ్రెస్ శ్రేణులు ఇంటి బాట పట్టారు. రెండో షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్ నుంచి 4.00 గంటలకు నకిరేకల్ చేరుకోవాల్సి ఉంది. కాగా 4.47 నిమిషాలకు ఆయన సభాస్థలికి చేరుకున్నారు. 4.54కు ప్రసంగం మొదలుపెట్టిన రేవంత్‌రెడ్డి జనాలు వెళ్లడం చూసి 5.11 నిమిషాలకు ప్రసంగం ముగించారు. ముఖ్యనేతలు వచ్చే సమయానికి సభా ప్రాంగణం వెలవెలబోతూ కనిపించింది. ప్రసంగించే సమయానికి 7 నుంచి 8 వేల మంది లేకపోవడం గమనార్హం. అంతకుముందు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తుండగానే రేవంత్‌రెడ్డి సభకు రాడు అనే ఆలోచనతో కాంగ్రెస్ శ్రేణులు వందల సంఖ్యలో వెళ్లిపోయారు. నకిరేకల్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైందని చెప్పేందుకు ఈ సభే సంకేతమని ప్రజలు చర్చించుకుంటున్నారు.